
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
15 సెప్టెంబర్ 2025





# నేడు పింఛన్ల పెంపుకై చలో ఘట్కేసర్

## తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

**ఘట్కేసర్, సెప్టెంబర్ 14(జనం సాక్షి) :** సోమవారం ఉదయం 10 గంటలకు జరగబోయే ఛలో తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం సందర్భంగా ప్రెస్‌మీట్‌లో నాయకులు మాట్లాడుతూ.. వికలాంగులకు రూ. 6000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పింఛన్దారుల పెన్షన్లు రూ.4000లకు పెంచాలని, పూర్తి కండరాల క్షీణత గలిగిన వారికి 15 వేల రూపాయలు ఇవ్వాలని అలాగే దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ.. చలో తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం విజయం వంతం చేద్దాం.. ! అంటూ.. అన్ని రకాల పింఛన్ల పెంపుకై చేపట్టిన చలో తాసిల్దార్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి పింఛన్దారులంతా తరలివచ్చి ఈ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విహెచ్పిఎస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ మొక్క ఉపేందర్ గౌడ్ కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, కేల్ మహేందర్ నగర్ వికలాంగుల కాలనీ, రాజీవ్ గృహకల్ప లింగాపురం చౌరస్తా వద్ద విహెచ్పిఎస్ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ మొరిగాడి నరసింహా గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రెస్‌మీట్ సమావేశంలో వీహెచ్పీఎస్ మండలా ధ్యక్షుడు ఆకుల లింగమల్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం పెన్షన్లు పెంచుతామని చెప్పి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ ఊసే లేదని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల సెప్టెంబర్ 15 సోమవారం నిర్వహించబోయే చలో తాసిల్దార్ ముట్టడి కార్యక్రమంలో ప్రతి ఒక్క పింఛన్దారులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైస మైసయ్య, మీసాల లక్ష్మి, రాగం పద్మ, దాసరి బుల్లయ్య, నూనె ఉంటున్న రాములు గౌడ్, యాదగిరి, గడ్డం అంజయ్య, దారోజు కవిత, పప్పుల నిర్మల, ఎలగొండ బిక్షపతి, జెర్రిపోతుల సాలమ్మ, కే బాలమని, భూతం అరుణ తదితర నాయకులు పింఛన్దారులు పాల్గొన్నారు.

# 25 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- వెల్జాల్ పాఠశాలలో చదువుకున్న 1999-2000 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తలకొండపల్లి సెప్టెంబర్ 14(జనంసాక్షి):** వారంతా 1999-2000వ సంవత్సరంలో పదవ తరగతి చదివారు. ఎక్కడెక్కడో స్థిర పడ్డారు.కొందరు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుంటే.. మరికొందరు సొంతంగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇంకొందరు స్వశక్తితో కష్టపడుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరంతా 25 ఏండ్ల తర్వాత ఆదివారం ఒక్కచోటుకు చేరారు. చిన్నపిల్లల్లా మారి సందడి చేశారు. ఆడిపాడి గంతులేశారు.చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్నారు.ఈ అపురూప ఘట్టానికి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా మారింది.వెల్జాల్ హైస్కూల్లో 1999-2000,వ సంవత్సరా నికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఈ వేడుకకు ఆనాడు పాఠాలు చెప్పిన 7 మంది ఉపాధ్యా యులతో పాటు,ఆ పాఠశాలలో చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ కు చెందిన దాదాపు 60 విద్యార్థులు హాజరయ్యారు.ఆడి పాడి సందడి చేయడమే కాకుండా ఆనాటి తీపి గురుతులను ఒకరికి ఒకరు నెమరు వేసుకున్నారు.ఆ బ్యాచ్‌కు చెందిన 5 మంది వివిధ కారణాలతో మృతి చెందిన వారికి ఘనంగా నివాళులు అర్పించి మౌనం వహించారు. భౌతికంగా చనిపోయిన మిత్రులు తమ మధ్య లేకున్నా వారి స్మృతులు తమతోనే ఉన్నాయన్నారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరినీ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి మెమంటోలను బహూకరించారు. ఈ సందర్భంగా హాజరైన ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రావు,బ్రహ్మచారి,ఖాజా ఆరిపోద్దిన్, నరసింహ్మా, వెంకట్ రాములు గౌడ్, అంజయ్య, శ్రీనివాసులు, మాట్లాడుతూ.. 25 సంవత్సరాల క్రితం పాఠాలు చెప్పిన తమను గుర్తుంచుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన పూర్వ విద్యార్థులను అభినందించారు. రిటైర్మెంట్ అయి వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డా తమను వెల్జాల్ పాఠశాలకు తీసుకురావడం ఆనందాన్ని కలిగించిందని, విద్యార్థుల ప్రేమకు చాలా సంతోష పడుతున్నామని వెల్లడించారు. తాము పాఠాలు చెప్పిన విద్యార్థుల్లో చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయులే కాకుండా వివిధ రంగాల్లో స్థిర పడటం గొప్ప విషయమన్నారు.ఎవరు ఎక్కడ స్థిరపడ్డా కలిసిమెలిసి ఉండి ఆపదలో ఉన్నవారికి అండగా ఉండాలని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. 25 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసేందుకు సంవత్సరం పాటు కష్టపడ్డామని,వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ అందరినీ ఒక్కచోటుకు చేర్చడానికి తీవ్రంగా శ్రమించామన్నారు.కష్ట పడితే ఫలితం దక్కుతుందనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమని,సంఘటిత కృషితో 1999-2000 బ్యాచ్ విద్యార్థుల్లో 80 శాతం మంది హాజరుకావడం గొప్ప విషయమన్నారు. ఈ ఆత్మీయ వేడుకల్లో శ్రీనివాసులు, ఆరిఫ్, శశి కుమార్, జనార్దన్ రెడ్డి,తూర్పు శ్రీను,బహుగుణ రెడ్డి,ఎండి మైనుద్దీన్, సుదర్శన్, శ్రీను, రామచందర్, రవి, పాండు గౌడ్,చంద్రయ్య,చేన్న కిష్టయ్య, శ్రీహరి, హరిలాల్, శ్రీశైలం, గణేష్, వరలక్ష్మి, మంజుల, స్వాతి, రమాదేవి సాయిలక్ష్మి, జ్యోతి, భాగ్య, అప్సర సుల్తాన్, అస్రాబేగం, గీత, విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# రైతుల యూరియా కష్టాలు తీర్చేది ఎప్పుడో..

- మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి
- దేశ చరిత్రలో యూరియా కోసం రైతుల తిప్పలు



**మొయినాబాద్ సెప్టెంబర్ 13 జనం సాక్షి :** దేశ చరిత్రలో యూరియా కోసం రైతులు ఇంతలా తిప్పలు పడ్డ పరిస్థితులు ముందే ప్పుడు లేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆవేధన వ్యక్తం చేశారు. శనివారం రైతులు పడుతున్న కష్టాలను చూసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలన పల్ల పంట పోలాల్లో ఉండాల్సిన రైతులు యూరియా కోసం ఆఫీసుల చుట్టు, అధికారుల చుట్టు రోడ్లపై బారులు తీరుతున్నార న్నారు. ఎదుగుదలలో వరి పత్తి పూత దశలో ఉందని యూరియా వేయకపోతే దిగుబడి రాదు అని రైతులు లబోది బోమంటూ మొత్తుకుంటున్నా రైతులకు మాత్రం యూరియా కరువైందన్నారు. వరి పోట్ట దశలో ఉందని యూరియా చల్లకపోతే పంట వేసి వృర్థం అని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి విన్నవిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రైతుల ఆవేధన చూస్తే గుండె తరుక్కుపోతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాలు, మండలాలలో నెలకొన్న యూరియా సంక్షోభానికి రైతుల ఆగ్రహం నిదర్శనం అన్నారు. పాలకులు మారిన పాలసీలు మారిపోతాయా రైతుల కష్టాలు తీర్చని ప్రభుత్వం ఉండి ఏమి లాభమన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియా తెప్పించడంలో సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ సంక్షోభం ఏర్పడిందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఫామ్ ఆయిల్పై దిగుమతి సుంఖాన్ని పది శాతం తగ్గించడంతో ఫామ్ ఆయిల్ రైతులు ఆందోళన చెందుతున్నాం న్నారు. యూరియా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల రైతులు కంటినిండ నిద్ర పోని పరిస్థితి నెలకొందని ఆవేధన వ్యక్తం చేశారు. త్వరలో యూరియా కష్టాలు తీర్చాలని ఆయా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**తలకొండపల్లి సెప్టెంబర్ 14(జనంసాక్షి):** తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామానికి చెందిన చిల్కం బాలస్వామి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకు న్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం పురస్కరించుకుని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ఉప్పల్ (బాలుర) లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సిల్కం బాలస్వామి పిజిటి తెలుగు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఇటీవల విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్.యోగిత రాణా చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం వెల్జాల్ పాఠశాల లో 1999-2000 సంవత్స రంలో చదువుకున్నపూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించారు. తను కూడా వెల్జాల్ పాఠశాలలోనే చదువుకొని ఉపాధ్యాయునిగా ఉద్యోగాన్ని పొంది గత 18 సంవత్స రాలుగా ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దారు. తను చేసిన ఉత్తమ సేవలకుగాను ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా యునిగా అవార్డు పొందిన శుభ సందర్భంగా డాక్టర్ సిల్కం బాలస్వామిని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీ సుధాకర్, తూర్పు శ్రీను, ఆరిఫ్, సుదర్శన్, శ్రీనివాసులు, చంద్రయ్య, శశి కుమార్, రవి, మల్లేష్, జనార్ధన్ రెడ్డి ఉన్నారు.





# అనాథలకు, నిరాశ్రయులకు అన్నదానం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వాహనంలో సంచరిస్తూ ఫుట్‌పాత్‌ల మీద ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి స్కై ఫౌండేషన్ 284వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సేవాసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గుంపులు,గుంపులుగా సంచరిస్తున్న

# వీధి కుక్కల నియంత్రణ ఏది?

- భయభ్రాంతులకు గురవుతున్న వాహనదారులు,ప్రజలు
- వీధి కుక్కల బెడదను నివారించాలి



**బొంరాస్ పేట,సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రోజురోజుకు వీధి కుక్కల బెడద ఎక్కువ వుతుంది.ముఖ్యంగా రోడ్లపై గుంపులు గుంపులుగా తిరగడంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.గ్రామాల్లో రాత్రి,పగలు తేడా లేకుండా రోడ్లపైకి వచ్చి సంచరిస్తున్నాయి.ముఖ్యంగా చిన్నారులు,బడిపిల్లలు,వృద్దులు గుంపులు గుంపు లుగా తిరుగుతున్న కుక్కలను చూసి హడలెత్తిపోతున్నారు.ఉన్నత అధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను నివారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రాత్రిపూట వెళ్లాలంటే భయంగా ఉంది. తుంకిమెట్ల నుండి నాందార్ పూర్ వెళ్లేదారిలో కోళ్ల ఫారం సమీపంలో రాత్రిపూట కుక్కలు వెంబడిస్తున్నాయి.రాత్రిపూట వెళ్లాలంటే భయంగా ఉంది. అధికారులకు కుక్కల బెడదను నివారించాలి.

## బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి

- బాల్య వివాహాల రహిత ప్రపంచాన్ని రూపుదిద్దుదాం
- బాల్య వివాహాలు నిర్వహించమని ప్రతిజ్ఞ చేసిన పాస్టర్లు
- వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్

**పెద్దెముల్ సెప్టెంబర్ 14(జనంసాక్షి):** బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మంబాపూర్, తింసాన్‌పల్లి, నాగులపల్లి గ్రామాల్లోని చర్చిల్లో బాల్య వివాహాలు చేయమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడు తూ..ప్రపంచవ్యాప్తంగా 39 దేశాల్లో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా బాల్యవివాహాలు నమోదు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలను రూపుమాపేందుకు చర్చి పాస్టర్లతో పాటుగా పురోహితులు, ఖాజీలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ,కె.గోపి,సంపత్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ గుడిసే శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు నర్సింహులు, గుమ్మడి రమేష్, రోజా తదితరులు పాల్గొన్నారు.




### స్నేహితుల కుటుంబాలకు ఆపద

# అండగా నిలిచిన బాల్య స్నేహితులు

- ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

**బొంరాస్ పేట, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల.. స్నేహమేరా బతుకు బాటలో నీడనిచ్చే తోడురా అనే పాట గుర్తుకు వచ్చేలా వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట మండ లం మదన్ పల్లి, మెట్లకుంట గ్రామంలో స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసే సందర్భంలో కనిపించిన విధార గాథపై జనం సాక్షి కథనంతో.. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మదనపల్లి గ్రామానికి చెందిన రాస్నం వెంకటయ్య (36) తాగుడుకు బానిసై భార్య మందలించిందని క్షణికావే శంలో పురుగుల మందు తాగి ఆగస్టు 28న మృతి చెందాడు.అనాథలుగా మారిన భార్యా పిల్లలకు అండగా ఉండేందుకు గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితులు రూ.6 వేల ఆర్థిక సహాయంతో పాటు కుటుంబానికి అవసరమైన నిత్యవసర సరుకులను అందజేసి మేమున్నామంటూ భరోసా కల్పిం చారు.మరో ఘటన మెట్లకుంట గ్రామానికి చెందిన బొంపల్లి కృష్ణ (30) హైదరాబాద్ నగరంలో విద్యుత్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా ప్రమాదవశాత్తు సెప్టెంబర్ 10న బిల్డింగ్ పై నుండి కింద పడి మృతి చెందాడు. దీంతో అనాథలుగా మారిన కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు బొంరాస్ పేట



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007 8 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన స్నేహితులు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చి మృతుని భార్య పూజకు రూ.10 వేల ఆర్థిక సహాయం కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో రూ. 50,000 పిక్స్డ డిపాజిట్ చేసి తమ ఔదా ర్యాన్ని చాటుకున్నారు. స్నేహితులలో ఎవరికి ఆపద వచ్చిన అండగా నిలవాలని అందరూ నిశ్చ యించుకోవడం స్నేహానికి ఉన్న విలువ మరొకసారి ఉట్టి పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నూతన కురుమ సంఘం ఏర్పాటు

- పాల్గొన్న మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య

**శంకర్ పల్లి సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మండలంలోని మిర్జాగూడ గ్రామంలో నూతన కురుమ సంఘం కార్యవర్గం ఏర్పాటయింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంకర్పల్లి మండల కురుమా సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య, ఉపాధ్యక్షులు మోతుకు పల్లి అశోక్, భరణి రాజు, కురుమ వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఒగ్గు కుమార్, ఉపాధ్యక్షులుగా కంది లక్ష్మణ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య మాట్లాడు తూ...కురుమ సంఘం బలోపేతానికి మరింత కృషి చేయాలని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కొత్తగా పొందిన రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ

- రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సాహస నిర్ణయం
- మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి బాబు



**మోమిన్ పేట సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** గత పది పదిహేను సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సాహస నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు పేర్కొన్నారు మండలంలో 500 పైగా కొత్త రేషన్ కార్డులు గారి అయ్యాయని వారం దరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో 8 లక్షల పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యా యని వారందరూ సన్నబియ్యంతో ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సాహస నిర్ణయానికి ప్రతి ఒక్క లబ్ధిదాంి డు కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆయన అన్నారు.

# అమరుల ఆశయాలను కొనసాగిద్దాం: సిపిఐ




**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బలి అయిన అమరుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరుగుతున్న సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కుత్బుల్లాపూర్, రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్-2 శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కుత్బుల్లాపూర్‌లో సిపిఐ జెండాను ముత్యాల యాదిరెడ్డి ఎగరవేయగా, రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్-2లో ఆందోజు రవీంద్ర చారి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడు తూ, నిజాం నిరంకుశ పాలనలో మహిళలను బట్టలిప్పి బతుకమ్మలు ఆడించడం, దొరల అహంకారం వంటి అన్యాయాలనే రైతాంగ సాయుధ పోరాటం ఎదుర్కొందని తెలిపారు. ఈ పోరాటం మతాల మధ్య పంచాదిగా కాకుండా ఆత్మగౌరవం కోసం, తెలంగాణ అస్తిత్వం కోసం జరిగినదని స్పష్టం చేశారు."రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో చెరగని పోరాటం. ఆ అమరుల త్యాగగాథలను యువతరం తెలుసుకోవాలి. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని వారు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17న రావి నారాయణరెడ్డి ఫేజ్-3 భూ పోరాట కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, కుత్బుల్లాపూర్ శాఖ కార్యదర్శి పొన్నాల యాదగిరి, రావి నారాయణరెడ్డి కాలనీ శాఖ కార్యదర్శి చిర్ర శేఖర్, బిఓసి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి వేణుగోపాల చారి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు కాటి అరుణ, పార్టీ నాయకులు వట్టి నవనీత, బాల్ రెడ్డి, దుపం నిరంజన్, లావణ్య, సుధాకర్, రేణుక శ్రీకాంత్, వినోద్, అరవింద్, ఈశ్వరయ్య, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

- రాచరికం రద్దుకై ప్రజాపోరాటానికి మతమురంగు పులమ వద్దు
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**చేవెళ్ల, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** రాచరికం రద్దుకై ప్రజాపోరాటానికి మతమురంగు పులమ వద్దని, ఆనాటి కమ్యూనిస్టుల త్యాగాలు పోరాటాలు లేకుండా విలీనం జరిగేదా అని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నియోజకవర్గం ఇన్చార్జి కె.రామస్వామి అధ్యక్షతనలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ భూస్వామ్య గులాం గిరికి, అణచివేత, దోపిడీలకు, వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం మట్టి మనుషులు చేసిన తిరుగుబాటు బాంచన్ కాల్మొక్త నుండి దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టుల పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని తెలిపారు. పాలక పక్షాలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం హిందువులకు ముస్లింలకు జరిగిన పోరాటమని దానికి మతము రంగు పులిమి చరిత్రను వక్రీకరిస్తున్నారని, షేక్ బందగి మగ్దుమ్ మోహినుద్దీన్, ప్రొఫెసర్ కయ్యుం ఖాన్ జన్వాస్ మొదలగు ముస్లిం కమ్యూనిస్టు యోధులు నిజాం నిరంకుశ పాదనకు ఎదురొడ్డి ప్రాణాలు అర్పించారని అన్నారు. ఇది నిజం కాదా అని మతోన్మాద శక్తులను ప్రశ్నించారు. అదేవిధంగా రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలాదేవి, చాకలి ఐలమ్మ మొదలగు కమ్యూనిస్టు యోధులు భూస్వాముల దొరల గడీలను తొలగించి నిజాం ప్రభువును పరిగెత్తించి పోరాటంలో 4000 గ్రామాలను నిజం బానిసత్వ పాలన నుండి వెట్టి చాకిరి నుండి విముక్తి చేయడం జరిగిందన్నారు. 10 లక్షల భూస్వాముల దొరల భూములు పేద ప్రజలకు పంచిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని తెలిపారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15వ రోజున స్వాతంత్రం వస్తే నిజాం హైదరాబాద్ సంస్థానంలో ఉన్నటువంటి ప్రాంతానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 1948 సెప్టెంబర్ 17వ తేదీన భారత దేశంలో విలీనం అయిందని, అప్పుడే హైదరాబాద్ సంస్థానానికి నిజమైన స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీని సమ్మెఖ దినోత్సవం పేరు కాకుండా అధికారికంగా విలీన దినోత్సవం పేరుతో నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్పించి భావితరాలకు బంధించాలని అమరవీరుల స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, రావి నారాయణరెడ్డి, మగ్గం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మపక్షం లాంటి ఆనాటి సాయుధ పోరాట యోధుల స్మారక విగ్రహాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని, విగ్రహాల ఏర్పాటు తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈనెల 17వ తేదీన రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ ఉంటుందని తెలిపారు. సభను కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం. ప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు యండి.మక్బూల్, శంకర్పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్, మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కే.శ్రీనివాస్, షాబాద్ మండల పార్టీ కార్యదర్శి పి.శ్రీశైలం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, వడ్ల మంజుల గ్రామ కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు, మహిళా సంఘం పార్టీ శ్రేణులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి శాంతి, ప్రేమ ,మానవత్వాన్ని అందించిన మహోన్నత వ్యక్తి మహ్మద్ ప్రవక్త

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** ప్రపంచానికి శాంతి, ప్రేమ, మానవత్వాన్ని మార్గ నిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి మహ్మద్ ప్రవక్త అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. ఆదివారం మిలాద్ ఉల్ నబి వేడుకలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో పర్యటించి ముస్లిం సోదరులను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మగ్దుమ్ నగర్ లో నిర్వహించిన మిలాద్ ఉల్ నబీ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, ప్రేమ ,మానవత్వాన్ని బోధించిన మహమ్మద్ ప్రవక్త అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. కుల మతాలకతీతంగా వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ప్రేమ, అనురాగాలకు కుల మతము అడ్డురావన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన ర్యాలీని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి అజామ్, సయ్యద్ సాజిద్, మక్సూద్ అలీ,మహమూద్,సోహైల్, ఇబ్రహీం, అన్వర్, సల్మాన్, ఖదీర్, తాహెర్, షౌకత్ అలీ, ముస్తఫా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

**మల్కాజిగిరి,సెప్టెంబర్14(జనంసాక్షి):** అన్ని వర్గాల అభ్యున్నతికి బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ డివిజన్ కు సంబంధించిన కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీలకు చెందిన పలువురు యువకులు, నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి యువకులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, మురుగేష్, నర్సింగ్, నర్సింగ్ రావు, శెంకర్,భాను, సిహెచ్ వెంకటేష్, కిట్టు, కావలి శ్రీనివాస్ తో పాటు పార్టీలో చేరిన వారిలో సుధామ, మధుకర్ రెడ్డి, నాగరాజు, రాంప్రసాద్, అజయ్, వీరరాజు పెద్దరాజు తోపాటు సుమారు 50 మంది యువకులు పార్టీలో చేరారు.



## ఉప్పల్‌కి తప్పని తిప్పలు



**ఉప్పల్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** ఉప్పల్ టు వరంగల్ ప్రయాణించే ప్రయాణికుల కు ఉప్పల్ రింగ్ రోడ్ నుండి మేడిపల్లి వరకు రోడ్ల గుంతల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళ్లలో వర్షం పడితే హా బాధ వర్ణనా తీతం అదే సమయం లో అంబులెన్స్ వస్తే ఎటు వేపు పోవాలి అన్నా గంట సమయం పడుతుంది.అప్పటి వరకు ప్రాణాలు గాల్లో నే ఉంటాయి.అని ప్రయాణికులు అంటున్నారు.ఈ సమస్య కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తొందరగా పరిష్కారం చెయ్యాలని ప్రయాణికులు అంటున్నారు.

## రైతులకు యూరియా సరఫరా చేయలేని కేంద్ర ప్రభుత్వం వెంటనే పదవి నుండి తప్పుకోవాలి

**– మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్**



**మోమిన్ పేట సెప్టెంబర్ 14(జనంసాక్షి):** రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయలేని కేంద్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ ఆరోపించారు వికారాబాద్ జిల్లాలో రైతులు యూరియా కోసం ఎంత పరిగెప్పలు కాస్తున్నారు బిజెపి నాయకులకు కనిపించడం లేదా ఉదయం నుండి సాయంత్రం వరకు తిండి తిప్పలు లేక గ్రామాల్లోకి రైతులు సాయంత్రం వరకు క్యూ లైన్ లో నిలబడ్డ కనీసం ఒక బస్తా యూరియా కూడా దొరకని పరిస్థితి దాపురించిం దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులపై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర డిమాండ్ మేరకు యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి అన్నారు బిజెపి ఫలిత రాష్ట్రాల్లో ఎప్పటికీ అప్పుడు నిల్వ ఉంచుకున్న యూరియా కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలకు ఇంత కక్ష ఎందుకని ఆయన ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతు ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం అని జిర్నించుకొని కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆయన సూచించారు లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతు సంఘాలతో కార్యక్రమం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేత



**బొంరాస్ పేట,సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మహబూబ్నగర్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించారు.బొంరాస్ పేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బాకారం మల్లయ్య,బొంరాస్ పేట బాలికల సిపిఎస్ పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం లక్ష్మి,చౌదర్పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీప్రియ,కొడంగల్ బాలుర ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు యేసు రత్నంను లయన్స్ క్లబ్ ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించింది. ఈ మేరకు ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించారు.

## రోడ్డుకు మరమ్మత్తులు

- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**కేశంపేట్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామం నుండి చిన్న రేవల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్ , కొండారెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు త్రిప్పిశెట్టి సుదర్శన్ లు మరమ్మత్తు చేయించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిపోయింది. వాహనదారులు, రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విషయాన్ని గుర్తించిన సుదర్శన్, కరుణాకర్ లు తమ సొంత ఖర్చులతో రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో మట్టిని పోయించి తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. సమస్యకు పరిష్కారం లభించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, నిరంజన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# దేశ అభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలు

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** దేశ అభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. ఆదివారం ఎంటి ఆర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ప్యారడైజ్ ఫంక్షన్లో ఏర్పాటుచేసిన గెట్ టు గెదర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమైంది అన్నారు. కార్మికుల సంక్షేమానికి తాను ఎల్లవేళలా కట్టుబడి ఉంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి నారాయణ, ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య, లీగల్ అడ్వైజర్ దామోదర్ రెడ్డి, సలహాదారులు బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లు సత్యానారాయణ, రవీందర్ రెడ్డి, సమ్మయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, టి రాముడు, సంయుక్త కార్యదర్శిలు శ్రీనివాసరావు, సిద్ధి రాములు, తిరుపతి నాయుడు, మణికుమార్, శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శి మధుసూదన్ రావు, అనంతరావు, కీర్తి శ్రీనివాస్, స్కైలాబ్, నరసింహారెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి, యూనియన్ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

# బస్టాండ్ కూల్చిన వారిపై కఠిన చర్యలు

- ఎస్ఐ శైలజ



**కోట్ పల్లి సెప్టెంబర్ 14(జనంసాక్షి):** కోట్ పల్లి మండల పరిధిలోని బార్వాద్ తాండ సమీపంలోని ఆర్టీసీ బస్టాండ్ ను కూల్చివేసిన ఘటనపై ఎస్ఐ శైలజ విచారణ చేపట్టారు. ఆదివారం బస్టాండ్ ను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ..... ఈ ఘటన బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బస్టాండ్ కూల్చివేతపై కేసు నమోదు చేసి విచారణ అనంతరం నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శైలజ స్పష్టం చేశారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

**దోమ సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మిలాద్ ఉన్ నబి వేడుకలు మండలంలో మైనార్టీ నేతలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామం గ్రామ మైనార్టీ నేతల ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి సంబురాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలందరికి అన్నదానం చేసి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. జామియా మసీదు నుంచి గ్రామంలో శాంతి ర్యాలీ నిర్వహించి మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ..మహ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని గుర్తు చేశారు, వారి మార్గంలో ప్రతి ఒక్కరు పయనిస్తూ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూచించారు. మహ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్థకం చేయాలని కోరారు.



# ఆపరేషన్ కంగారును వెంటనే ఆపాలి

- మావోయిస్టులను చర్చలకు పిలవాలి
- మోడెం బాలకృష్ణ కు నివాళులర్పించిన
- మాజీ ఎంపీ మధు యాష్కీగౌడ్



**హయత్ నగర్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** పోలీస్ ఎన్కౌంటర్ లో మరణించిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు మోడెం బాలకృష్ణ పార్థివదేహాన్ని చాదర్ ఘాట్ లోని వారి నివాసం వద్ద కు వెళ్లి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మధు యాష్కీగౌడ్ మాట్లాడుతూ పేద కుటుంబం లో పుట్టిన బాలకృష్ణ ఆ రోజుల్లోనే ఇంజనీరింగ్ చదివి నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారని, ఇంగ్లీషులో ఉన్న బ్రిటీష్ కాలం నాటి జైల్ మాన్యువల్ ను తెలుగులో అనువదించిన మొదటి వ్యక్తి బాలకృష్ణ అని అన్నారు. మావోయిస్టు ఉద్యమంలో చేరి ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. మావోయిస్టులంటే ఉగ్రవాదులు కాదని, సమాజంలో దోపిడీ, అన్యాయాలను ప్రశ్నించేవారన్నారు. మావోయిస్టులు అడుగుతున్న ప్రజలకు సామాజిక, ఆర్థిక న్యాయం లాంటి సమస్యలను పరిష్కరించకుండా.. వారిని లేకుండానే చేయాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమని వారు పేర్కొన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పినా, వారిని పిలవకుండా ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అంతమొందించడమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ- అమిత్ షాలు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆక్షేపనీయమన్నారు. 2026 మార్చి 31 వరకు మావోయిస్టులు లేకుండా ఏరి వేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గమని, కానీ అదే మార్చి 31, 2026 వరకు దేశంలో పేదరిక నిర్మూలన చేపడుతాం... ఆర్థిక అసమానత రూపుమాపుతాం.. నిరుద్యోగం నిర్మూలిస్తాం.. అని చెప్పగలిగే దమ్ముందా కేంద్ర ప్రభుత్వానికి అని వారు ప్రశ్నించారు. తనకు అనుకూల పారిశ్రామికవేత్తలకు దేశంలోని సహజ సంపదలను దోచి పెట్టేందుకే నక్సలిజం నిర్మూలన తప్పా.. దేశం లో పేదల హక్కుల రక్షణ, వారి సమస్యల నిర్మూలనకు కాదన్నారు. హింసకు హింస పరిష్కారం కాదు, తుపాకీతో సమస్యలు తీరవన్నారు. వెంటనే ఆపరేషన్ కగార్ ను ఆపాలని, మావోయిస్టులను చర్చలకు పిలవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలోనే ఉంటున్న దేశ పౌరులైన మావోయిస్టులను చంపడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజలు ఎవరైనా మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్స్ అని ముద్ర వేసి కవులను, కళాకారులను, మేధావులను అణిచివేయాలని చూస్తున్నారని వారు విమర్శించారు. మోడెం బాలకృష్ణ సతీమణి జైల్లో ఉన్నదని, కనీసం దహన సంస్కారాలకు కూడా బెయిల్ ఇవ్వకపోవడమంటే ప్రభుత్వానికి మానవత్వం కూడా లేనిదని వారు పేర్కొన్నారు.

# నగరంలో రాంగ్ నూతన స్టోర్ ప్రారంభం

**– సందడి చేసిన బాలివుడ్ స్టార్ ఇబ్రాహీం అలీ ఖాన్**



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి) :** నగరంలో బాలివుడ్ స్టార్ ఇబ్రాహీం అలీ ఖాన్ సందడి చేశా రు.యువత కోసం అగ్రగామి ఫ్యాషన్ బ్రాండ్ అయి న రాంగ్ నూతన స్టోర్ ను హిమాయత్ నగర్ లో రాంగ్ కొత్త బ్రాండ్ అంబాసిడర్, బాలీవుడ్ నటుడు ఇబ్రాహీం అలీ ఖాన్ ముఖ్య అతిథిగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా రాంగ్ సహ వ్యవస్థాపకులు అంజనా, విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య బిర్లా గ్రూప్ కు చెందిన టిఎంఆర్‌డబ్ల్యు భాగస్వామ్యం తో నడుస్తున్న రాంగ్ ఇది 'మేక్ ఇన్ ఇండియా' విజయ గాథల కు ఒక గొప్ప ఉదాహరణ అన్నారు. కొత్త వింటర్ వేర్ కలెక్షన్ తోపాటు కొత్త ఫుట్ వేర్ లైన్ 'వ్రాంగ్' వాంగ్ కాక్ టైల్స్'ను ఇబ్రాహీం ఆవిష్క రించినట్లు చెప్పారు. 'రాంగ్ బట్ రియల్' పేరుతో త్వరలో డిజిటల్ ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇబ్రాహీం మాట్లాడుతూ యువత కోసం ఆకట్టుకునే డిజైన్స్ అందిస్తున్న రాంగ్ బ్రాండ్ దు స్తులను చాలా కాలం నుంచి ధరిస్తున్నానని, విరా ట్ కోహ్లితో పాటు 'రాంగ్'లో భాగస్వామ్యం కావ డం ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. తమ అభి మాన నటుడు హైదరాబాద్ రావడంతో యువత సెల్ఫీల కోసం ఎగబడ్డారు.

# కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ సభ్యురాలి పై దాడిచేసి సందీప్ మహారాజ్.




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 14( జనంసాక్షి):** మియాపూర్ కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ సభ్యురాలు రేకమ్మ తెలియ చేసిన సమాచారం ప్రకారం ఆలయనిర్మాణ సమయం నుండి ఆలయం లోపల పరిసర ప్రాంతంలో పూజసామాగ్రి షాప్ తాను నిర్వహించడం జరుగుతుందని, గత కొంత కాలంగా ఆలయంలో జరుగుతున్న అవకతవకాల పై హుండీ ఆదాయం విషయంలో జరిగిన అవకతవకాల పై ఈమధ్య కాలంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి కోర్టు ద్వారా ఇంజెంక్షన్ ఆదేశాలు పొందడం జరిగిందని. అయినప్పటికీ కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ నిన్న సందీప్ మహారాజ్ అనే వ్యక్తి ఆయన అనుచరులతో ఆలయానికి సంబంధించిన అకౌంట్ కు సంబందించిన బ్యానర్లను చింపడం తో పాటు ఈరోజు సందీప్ మహారాజ్ అతని అనుచరులు కటిక సాయి, శివరాజ్ ముదిరాజ్ లు మహిళ అనికూడా చూడకుండా అసభ్య పదజాలంతో నన్ను తిడుతూ దాడిచేయడంతో మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని రేకమ్మ తెలియజేసారు. .

# చదువు మధ్యలో ఆపిన వారికి ఇదొక సువర్ణ అవకాశం

- కొడంగల్ ఏపీఎం గోపాల్

**కొడంగల్ ,సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓపెన్ స్కూల్ విధానం ద్వారా చదువు మధ్యలో ఆపేసిన వారికి విద్యను కొనసాగించేందుకు గొప్ప అవకాశం అని కొడంగల్ ఏపిఎం గోపాల్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రంలో ఫీజు చెల్లించి ఓపెన్ స్కూల్ విధానంలో ఎస్ఎస్ సి పరీక్ష రాయవచ్చు అలాగే పాసై ఆర్థిక ఇబ్బందులతో చదువు మానేసిన వారు ఓపెన్ విధానంలో ఇంటి నుండి ఓపెన్ ఇంటర్ పూర్తి చేయవచ్చు అని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు, యువకులు ప్రతి ఒక్కరు ఈ విషయం తెలియజేయాలని 14 సంవత్సరములు నిండిన చదువు మధ్యలో ఆపేసిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్ష ఫీజు చెల్లించేందుకు 17వ తేదీ చివరి తేదీ చదువుపై ఆసక్తి గలవారిని మీ సేవ కేంద్రానికి తీసుకొని వెళ్లి అప్లై చేయించాలని కోరారు.



# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘన విజయం సాధించుకుందాం

- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి
- నరసింహారెడ్డిని సన్మానించిన భీమ్ భరత్, గౌరీ సతీష్



**మొయినాబాద్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించేందుకు అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్, అధికార ప్రతినిధి గౌరీ సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య తదితరులు కలిసి ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. సన్మానించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అందరం కృషి చేద్దామని తెలిపారు. పనులు కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి పూర్తి చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఆయా పార్టీలు అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం సరైనది కాదని పేర్కొన్నారు. పేదల పక్షాన అభివృద్ధి కోసం నిలిచిన కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పనిచేస్తుందని అన్నారు. సన్మాన కార్యక్రమంలో మోయినాబాద్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారం కోల్పోయి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్న కేటీఆర్

- బిఆర్ఎస్ అధికారంలో ఉండగా 35 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన సంగతి మర్చిపోయారా
- బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో మారిన ఎమ్మెల్యేలను రాజీనామాలు కోరడం భావ్యం కాదు

**మోమిన్ పేట సెప్టెంబర్ 14(జనంసాక్షి):** అధికారం కోల్పోయి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం మానుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అప్రాది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి మెజార్టీ ఉన్నప్పటికీ 35 మంది శాసనసభ్యులను సంతలో గొర్రెల్లాగా కొనుగోలు చేసుకుని ఇప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని చెప్పడం హాస్యపదంగా ఉందన్నారు కేటీఆర్ కెసిఆర్ లు కలిసి కొనుగోలు చేసిన ఎమ్మెల్యేలను ప్రతిపక్ష హోదా కూడా లేకుంటే చేసిన కాంగ్రెస్ సమయం కోసం ఎదురు చూసిందని ఏనాడు కూడా పార్టీ ఫిరాయింపులపై ఒత్తిడి తీసుకురాలేదని ఆయన అన్నారు ప్రస్తుతం పార్టీ మారిన బి ఆర్ఎస్ ఎమ్మెల్యేలను రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని కోరడం మంచి పద్ధతి కాదని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పార్టీ మారే కానీ అందులో ఎలాంటి రాజకీయం లేదని ఆయన అన్నారు ప్రజలు గమనిస్తున్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకే భవిష్యత్తు ఉందని దీన్ని గుర్తుంచుకొని కేటీఆర్ మాట్లాడాలని ఆయన హితవు పలికారు ప్రభుత్వంపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ కార్యకర్తలు పెరికిపం దలు కాదు చిచ్చర పిడుగులని ఆయన హెచ్చరించారు.



# పైరు కాదు ఇది పాకురు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14(జనంసాక్షి):** మంచాల మండలం లింగంపల్లి గ్రామ ంలో ఆదివారం ఓ ప్రైవేట్ ఫామ్ హౌస్ కి స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తో పాటు ప్రము ఖులు హాజరై సందడి చేశారు. ఈ చిత్రంలో కనిపిస్తున్నది పైరు అను కుంటే పొరపడిన ట్లే. పశువులు తాగి నీటితొట్టి . పరిశుభ్రత పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్టు అర్థమవుతుంది. ఇలా మురికి నీటితో రోజుల తరబడి శుభ్రం చేయకపోవడంతో లార్వా తయారయి దోమల పెంపుకు దోహదం చేసి గ్రామస్తుల అనారోగ్య పాలు చేస్తుందని గ్రామ కార్యదర్శి ఇకనైనా మేల్కొని గ్రామంలో దోమల నివారణ చర్యలు ఏర్పాటు చేసి తొట్టిని శుభ్రం చేయాలని ప్రారంభ కార్యక్ర మానికి వచ్చిన పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# లింక బాటిల్‌లో ఈగ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14(జనంసాక్షి):** ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని మంగల్ పల్లి చౌరస్తా వద్ద గల బెంగళూరు బేకరీ అండ్ స్వీట్స్ వద్ద ఆదివారం సాయంకాలం కూల్ డ్రింక్స్ తాగుదామని వెళ్లిన వినియోగదారులకి లింకలో ఈగ రావడంతో బేకరీ యజమానిని అడగగా మాకు ఎలాంటి సంబంధం లేదని ఏదైనా ఉంటే డిస్టిబూటర్ తో మాట్లాడుకోండి అని దురుసుగా మాట్లాడడం జరిగింది. డిస్ట్రిబ్యూటర్‌కి చేరవాణి ద్వారా సంప్రదించగా మాట్లాడుతుండగానే ఫోన్ కట్ చేసి తిరిగి మళ్లీ కాల్ చేసిన స్పందించకపోవడంతో బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తూ పురుగులు, ఇంకేదైనా వచ్చిన తర్వాత పరిమాణాలు చోటు చేసుకుంటే ఎవరు బాధ్యులని, ఫుడ్ సేఫ్టీ అధికారులు గాని మున్సిపల్ అధికారులు గానీ వెంటనే స్పందించి ఈ బేకరీ ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# పద్మావతి కాలనీ ఫేస్-2 నూతన కార్యవర్గం ఎన్నిక

**బోడుప్పల్ (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మావతి కాలనీ ఫేస్ 2, నూతన కార్యవర్గం ఆదివారం నాడు కాలనీ సర్వ సభ్య సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుత కమిటీ కాల పరిమితి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా బెజడి బ్రహ్మం, అధ్యక్షులుగా బద్ధం మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బుర్ర అమర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కృష్టిపాటి సబ్రహ్మణ్యం, కోశాధికారిగా జి. విజయ్ సింగ్, సంయుక్త కార్యదర్శిగా ఇంద్రగంటి వెంకటాచారి, చౌద వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైజరగా పెరుమాళ్ల స్వామి, అడ్వైజర్ గా సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా కాస రాజు, నైనాకంటి లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యలను ఎన్నుకోవడానికి పాల్గొన్న కాలనీ వాసులకు, నూతన కమిటీ సభ్యులకు బెజడి బ్రహ్మం శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ భగవాన్ సత్యసాయి బాబా సేవ సమితి ఉచిత వైద్య శిబిరం

**చేవెళ్ల, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** చేవెళ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా సేవ సమితి ఉచిత వైద్య శభిరం నిర్వహించారు. ఉచిత వైద్యశిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, శ్రీ భగవన్ సత్యసాయి బాబా సేవ సమితి సభ్యుడు గోపాలచారి తెలిపారు. ఆదివారం శ్రీ సత్యసాయి చేవెళ్ల సేవ సమితి ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపాలిటీ, మండలంలోని 9 గ్రామాల్లో ఉచిత మెగావైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలకు ఉచితంగా వైద్యం పరీక్షలు చేయడంతో పాటు వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ వైద్యశిబిరంలో 120 మంది వైద్యులు, సిబ్బందితో నిర్వహించిన వైద్యశిభిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతంలోని పేదలకు ఉచితంగా వైద్యం అందించాలన్న లక్ష్యంతో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మెగావైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 3958 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, భక్తులు ఉన్నారు.

# వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు

**– ఎస్సై బాల వెంకటరమణ**



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన పుట్టి నర్సింలు (46), ఆగస్టు 24న ఉదయం 6 గంటల వెళ్లిన వ్యక్తి ఇంటికి రాలేదు.కుటుంబ సభ్యులు వెతికినా దొరకక పో వడంతో ఎట్టకేలకు ఆదివారం స్థానిక పోలీస్ స్టేష న్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకోవడం జ రిగిందని ఎస్సై బాల వెంకటరమణ అన్నారు.ఈ ఫోటోలోని కనబడితే స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలన్నారు.

# జగద్గిరిగుట్ట సిఐ.గా బాధ్యతలు స్వీకరించిన బి.వెంకటేశం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** సైబరాబాద్ పోలీస్ కమిష నరేట్ పరిధి,బాలానగర్ జోన్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐ.గా కూక ట్పల్లి పోలీస్ స్టేషన్‌లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన బి.వెంకటేశం బదిలీ పై వచ్చారు.ఇక్కడ సిఐ గా విధులు నిర్వహించిన కేతూరి నరసింహ సీపీ కార్యాలయంలో ఐటీ సెల్ సిపిఓగా బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ.బి. వెంకటేశం మాట్లాడుతూ నేరాల నియంత్రణలో,శాంతి భద్రతల పరిరక్ష ణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలను అంది స్తామని తెలిపారు.కేసుల విషయంలో పక్షపాత ధోరణి వ్యవహరించకు ండా ఎటువంటి రాజకీయ తావివ్వకుండా న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి



**చేవెళ్ల, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన వడ్డె మల్లేష్ (35) ట్రాక్టర్ డోజర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం పనినిమిత్తం నక్కలపల్లి గ్రామం నుంచి చేవెళ్లకు బైకెపై వస్తుండగా ఫరా ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో చేవెళ్ల నుంచి షాబాద్ వెళ్తున్న లారీని బైక్ ఢీకొట్టడంతో వడ్డె మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సరిత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 14(జనంసాక్షి):** బిజెపి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ గారి సతీమణి శ్రీమతి అనురాధ గారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ పెద్దలు శ్రీ బండారు దత్తాత్రేయ గారు శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ గారి ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అనురాధ గారు త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, పాల్గొన్నారు.

